యుద్ధం కావాలంటే సిద్ధమే



ట్రంప్ ట్రేడ్‌వార్‌పై చైనా తీవ్రస్పందన › 7

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

గురువారం THURSDAY 6.3.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 250 ‖ వెల (Price) రూ.6.50

సప్తమి

గురువారం, సూర్యోదయం: 6-31, సూర్యాస్తమయం: 6-24. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: సప్తమి ఉదయం 10-51 వరకు, తదుపరి అష్టమి. నక్షత్రం: రోహిణి రాత్రి 12-06 వరకు. వర్జ్యం: సాయంత్రం 4-26 నుంచి సాయంత్రం 5-58 వరకు. రాహుకాలం: పగలు 1-56 నుంచి పగలు 3-25 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-28 నుంచి ఉదయం 11-16 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-13 నుంచి సాయంత్రం 4-00 వరకు. అమృతకాలం: రాత్రి 9-01 నుంచి రాత్రి 10-33 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



## పంటకోసం రైతు ప్రయాస

భూగర్భ జలాలు అడుగంటి.. బోర్లు, బావులు వట్టిపోయి.. వాటి కింద వేసిన పంటలను కాపాడు కోలేక రైతులు అరిగోస పడుతున్నరు. నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలం ఇస్మాయిల్‌పల్లికి చెందిన రైతు మేడబోయిన పరశురాములు ఏడెక రాల్లో వరి పంట వేసిండు. 4 బోరు బావులున్నా చుక్కనీరు రాక పొట్టదశలో ఉన్న పంట కండ్లెదుటే ఎండుతుంటే కాపాడుకునేందుకు ఇలా ట్యాంకర్ ద్వారా తెచ్చి నీటి తడి అందిస్తున్నడు.



సూర్యాపేట కలెక్టరేట్ ముందు...

## సాగునీటి కోసం రుసురుస

ప్రభుత్వం ఎస్సారెస్పీ కాలువల ద్వారా సాగు నీరు అందించకపోవడంతో సూర్యాపేట జిల్లాలో వేలాది ఎకరాల్లో వరి పంట ఎండిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. నష్టపోయిన పంటకు ఎకరానికి రూ.30 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా చేశారు.

## కరెంటు కోసం అన్నదాత గోస

వరంగల్ నగరంలోని 3వ డివిజన్ కొత్తపేటలో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో 5 రోజులుగా విద్యుత్తు సరఫరా నిలిచిపోయి పంటలు ఎండిపోతున్నాయని రైతులు మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ ఆరెపల్లిలోని కొత్తపేట క్రాస్ వద్ద బుధవారం ధర్నా చేశారు. అన్నదాతల ఆగ్రహంతో దిగివచ్చిన అధికారులు సాయంత్రంలోగా సమస్యను పరిష్కరించారు.



## తాగునీటి కోసం గుస్సా

కాంగ్రెస్ ప్రభుత్వం తమకు తాగేందుకు గుక్కెడు నీళ్లు కూడా అందించడం లేదని మండిపడుతూ వాంకిడి మండలం ఎనోలి గ్రామస్తులు బుధవారం ఆందోళనబాట పట్టారు. దాదాపు 25 కిలో మీటర్ల దూరంలో ఉన్న కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్దకు ఖాళీ బిందెలతో వచ్చి ధర్నాకు దిగారు.



ఆసిఫాబాద్ కలెక్టరేట్ ముందు..

# ఇంకిన పాతాళ గంగ

## ఎండిన రైతన్న గుండె.. 3 జిల్లాల్లో కలెక్టరేట్ల ముట్టడి



### అప్పులు మీదవడ్డయ్!

నాకు ఆరెకరాల పొలమున్నది. రుణమాఫీ కాలే.. రైతుబంధు రాలే..అధి కారుల చుట్టూ తిరిగినా పట్టించుకోలే.. విధిలేక అధిక వడ్డీలకు రెండు లక్షల అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టి వరి పంట ఏసిన. పోయినసారి అప్పుచేసి రెండు బోర్లు ఏసిన. ఈ సారి భూమిల నీళ్లు లేక అవి ఎండిపోయినయ్. వాటి అప్పులు కూడా తీరలేదు. ఇప్పుడు పంటలు ఎండిపోయి పెట్టుబడులు సుత ఎల్లేటట్టు కనిపిస్తలేదు.

- సత్తయ్య, రైతు, తిప్పాయిగూడ, రంగారెడ్డి జిల్లా

- ఒక్కనెలలోనే 1.22 మీటర్ల లోతుకు నీళ్లు
- వేగంగా పడిపోతున్న భూగర్భ జల మట్టాలు
- వేసవి రాకముందే భయానక పరిస్థితులు
- చెరువుల్లో నీటిని నింపని రాష్ట్ర సర్కారు
- నిరుటితో పోల్చితే ఫిబ్రవరిలో భారీ తగ్గుదల
- కృష్ణాబేసిన్ పరిధిలో ఆందోళనకర స్థాయికి
- గోదావరి బేసిన్‌లోనూ ప్రమాద ఘంటికలు
- రాబోయే రోజుల్లో మరింత లోతుకు నీరు
- ప్రశ్నార్థకంగా 30 లక్షల బోరు బావుల సాగు
- పంటల రక్షణకు అన్నదాతల ఆపసోపాలు
- మళ్లీ బోరుబావుల తవ్వకానికి పరుగులు
- లక్షలు ఖర్చుపెట్టి బోర్లు వేసినా దక్కని ఫలితం
- అప్పుల పాలవుతున్నామని రైతుల గగ్గోలు

హైదరాబాద్, మార్చి5 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ జలమట్టం లోలోతుకు పడిపోతున్నది. వేసవికి ముందే ఈ పరిస్థితి ఉంటే ఏప్రిల్, మే నెలల్లో మరింత అధఃపాతాళానికి పడిపోనున్నది. ఒక్క నెలలోనే సగటున 1.22 మీటర్ల లోతుకు భూగర్భజలమట్టం పడిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి నాటికి 868 మి.మీ సగటు వర్షపాతానికి గాను 1,050 మి.మీ వర్షపాతం నమోదై 21 శాతం అధికంగా నమోదైంది. సగటు భూగర్భ జలమట్టం గత నెల ఇదేరోజున 7.06 మీటర్లు ఉండగా, ప్రస్తుతం 8.68 మీటర్లుగా నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా కేవలం 2 జిల్లాల్లో సగటు భూగర్భ జలమట్టం 0.32 నుంచి 5 మీటర్ల కంటే తక్కువ లోతులో ఉండగా, 22 జిల్లాల్లో 5-10 మీటర్లు మధ్య, మిగతా 9 జిల్లాల్లో 10 మీటర్ల కంటే ఎక్కువ లోతులో ఉన్నాయని భూగర్భ జలశాఖ తాజా నివేదికే వెల్లడిస్తున్నది. వాస్తవంగా › 6వ పేజీలో

## మాకేమన్న ఓటేసిండ్రా.. మీకెందుకు నీళ్లిడువాలె?



› 5

- సిరిసిల్ల జిల్లా రైతులపై కాంగ్రెస్ నాయకుల దురుసు ప్రవర్తన
- మల్కపూర్ రిజర్వాయర్ నీళ్ల డిగినందుకు అనరాని మాటలు!
- రైతుల ఆవేదన.. కేకే మహేందర్‌రెడ్డి, ఆది శ్రీనివాస్‌పై ఆగ్రహం
- కేటీఆర్ వల్లే నీళ్లొచ్చాయని వెల్లడి.. సోషల్ మీడియాలో వైరల్



### మంత్రి పొంగులేటి గారూ.. మాకిచ్చిన హామీలను అమలు చేయండి

తహసీల్దార్‌కు రాకాశితండా వరద బాధితుల వినతి › 8

## ఐబీ ఈఎన్‌సీని అడ్డుకున్న రైతులు



చలివాగు ఆయకట్టుకు నీరందడంలేదని ఆందోళన › 5

ధర్మసాగర్‌కు పంపింగ్ నిలిపివేయాలని డిమాండ్

## సాగునీటి కోసం రెండూర్ల కొట్లాట

- ఘర్షణలో పలువురికి గాయాలు
- కాంగ్రెస్ సర్కార్ తెచ్చిన తంటా › 5
- పంటలెండిపోయి రైతుల్లో నిర్వేదం
- మహబూబాబాద్ జిల్లాలో జీకే తండా, బాలాజీ తండాల మధ్య పంచాయితీ



## తెలంగాణ యాస, భాషకు దుర్గతి

- సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ స్కూళ్ల ఇష్టారాజ్యం
- తప్పనిసరి తెలుగును అమలుచేయని వైనం
- భాషా వాచకాల వాడకంలోనూ నిర్లక్ష్యం
- ప్రత్యేక చట్టమున్నా విద్యాశాఖ అలసత్వం › 12

# తెలంగాణకు అన్యాయమే బాబు చెప్పే సమన్యాయం

- రెండు కండ్ల సిద్ధాంతం మర్మమిదే
- నాడు ప్రాజెక్టులను అడ్డుకున్నదీ.. నేడు నీటిని అక్రమంగా తరలిస్తున్నదీ బాబే
- కేంద్రంలో ఉన్న పలుకుబడితో కుట్రలు
- బాబుకు వత్తాసు పలుకుతున్న కేంద్రం
- తెలంగాణకు అన్యాయం చేయడంలో చంద్రబాబు, జగన్ ఇద్దరిదీ ఒకేబాట
- రేవంత్‌కు కేంద్రాన్ని ఎదిరించే ధైర్యం.. చంద్రబాబును ప్రశ్నించే దమ్ములేదు
- తెలంగాణ నీటి హక్కుల కోసం పోరాడేది బీఆర్‌ఎస్సే: హరీశ్‌రావు



సిద్దిపేట, మార్చి 5 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): తెలంగాణకు అన్యాయం చేయడమే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్తున్న సమన్యాయం అని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ నిర్మిస్తున్న ప్రాజెక్టులపై అభ్యంతరం లేదని కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు అన్యాయం చేయడంలో చంద్రబాబు, జగన్ ఇద్దరిదీ ఒకే బాట అని విమర్శించారు. తెలంగాణ నీటి హక్కుల కోసం పోరాడేది బీఆర్‌ఎస్ పార్టీయేనని స్పష్టంచేశారు. బుధవారం ఆయన సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల చంద్రబాబు చేసిన ప్రసంగంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాను కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకించలేదని, సముద్రంలో కలిసే నీళ్లను మాత్రమే తీసుకెళ్తున్నానని, తెలంగాణ, ఏపీ తనకు రెండు కండ్లలాంటివని, రెండు రాష్ట్రాలకు సమన్యాయం జరగాలంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు హరీశ్‌రావు › 3వ పేజీలో

> రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనం, నిర్లక్ష్యం, బీజేపీ పక్షపాత ధోరణి వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతున్నది. రేవంత్‌రెడ్డికి కేంద్రాన్ని ఎదిరించే ధైర్యం, చంద్రబాబును ప్రశ్నించే దమ్ము లేదు. ఢిల్లీని చూస్తే రేవంత్‌కు భయం, చంద్రబాబు పట్ల గురుదక్షిణ.. దీంతో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతున్నది. – హరీశ్‌రావు



భద్రాద్రి జిల్లా ములకలపల్లి మండలం కమలాపురం పంపుహౌస్ నుంచి విడుదలవుతున్న సీతారామ ప్రాజెక్టు నీళ్లు

## కేసీఆర్ కట్టించిన సీతారామ ప్రాజెక్టే దిక్కు

- తొలిసారిగా సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు
- కాంగ్రెస్ వ్యతిరేకించిన ఆ ప్రాజెక్టే నేడు వరప్రదాయిని
- 'సీతారామ'తో పచ్చగా మారనున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా
- సాకారమైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కల

కేసీఆర్ కట్టించిన సీతారామ ప్రాజెక్టే ఇప్పుడు దిక్కయ్యింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వ్యతిరేకించిన ఆ ప్రాజెక్టే ఉమ్మడి ఖమ్మం జిల్లాకు వరప్రదాయినిగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో సాగర్ కింద ఎండుతున్న పొలాలకు ఇప్పుడు ఈ ప్రాజెక్టు నుంచే గోదావరి జలాలు మళ్లుతున్నాయి. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా బుధవారం సాగర్ ఆయకట్టుకు నీళ్లు చేరడంతో రైతుల ఆనందానికి అవధుల్లేవు. › 12

## పట్టభద్రుల సీట్లో మట్టికరిచిన కాంగ్రెస్

- సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిన రేవంత్ ప్రభుత్వం
- 50 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు
- సర్కారు మాయమాటలను నమ్మని పట్టభద్రులు
- ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు



హైదరాబాద్, మార్చి 5 (నమస్తే తెలంగాణ): పదిహేను నెలల పాలన పూర్తి చేసుకున్న రేవంత్‌రెడ్డి సర్కారుకు మరో ఎదురు దెబ్బ తగిలింది. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గంలో పరాజయం పాలైంది. సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయి పరాభవం చవిచూసింది. బుధవారం వెల్లడైన ఫలితాల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఘోర ఓటమి పాలయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో అలవికాని హామీలిచ్చిన కాంగ్రెస్‌కు, పాలనలో › 2వ పేజీలో

## రేవంత్ బీజేపీలోకి వస్తే స్వాగతిస్తం

› 8

బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ వ్యాఖ్య

## అమెరికాలో కాల్పులు.. తెలంగాణ విద్యార్థి మృతి

దుండగుడి కాల్పుల్లో మరణించిన ప్రవీణ్ › 7

రంగారెడ్డి జిల్లా కేశంపేటలో విషాదఛాయలు

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN
సూచించిన నేటి గుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు
12 గుడ్ల రిటైల్ ధర ₹ 62
ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో 85
డ్రస్సేడ్ స్కిన్‌తో కిలో 155
రిటైల్ లైవ్ బర్డ్ కిలో 107
స్కిన్‌లెస్ కిలో 177
Conditions Apply

## తెలంగాణ నుంచి మరో కంపెనీ ఔట్

1700 కోట్ల పెట్టుబడి, 2000 జాబ్స్ లాస్




- కార్నింగ్, కేన్స్ బాటలో ప్రీమియర్ ఎనర్జీస్
- ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాకు తరలింపు
- బీఆర్‌ఎస్ హయాంలో పెట్టుబడి పెట్టిన సంస్థ
- ప్రభుత్వం మారడంతో విస్తరణలోనూ మార్పు

హైదరాబాద్, మార్చి 5 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్ పాలనలో తెలంగాణకు క్యూ కట్టిన కంపెనీలు.. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పడినప్పటినుంచి వరుసగా బయటి రాష్ట్రాలకు క్యూ కడుతున్నాయి. ఇప్పటికే కార్నింగ్ ఇంటర్నేషనల్ కార్పొరేషన్, కేన్స్ సెమికాన్ వంటి ప్రఖ్యాత కంపెనీలు తెలంగాణ నుంచి తరలి వెళ్లగా, తాజాగా ప్రీమియర్ ఎనర్జీస్ సైతం ఏపీకి బయల్దేరింది. దీనివల్ల రాష్ట్రానికి రావాల్సిన రూ.1700 కోట్ల పెట్టుబడితోపాటు 2000 ఉద్యోగాలు › 2వ పేజీలో

# ఎల్‌ఆర్‌ఎస్‌లో ఓపెన్ లూటీ!

## కాగితాల్లో ఓ నీతి.. ఫీజులో మరో రీతి!



- పేరుకే పరిమితమవుతున్న ప్రో-రేటా ఓపెన్ స్పేస్ చార్జీలు
- పార్కులు, ఓపెన్ స్పేస్‌లంటూ స్వాధీనం చేసుకుంటున్న ప్రభుత్వం
- ఎల్‌ఆర్‌ఎస్ ఓపెన్ స్పేస్ చార్జీల్లో ఆ మేరకు లెక్కించని తగ్గింపులు
- సర్కారు ద్వంద్వ వైఖరితో సామాన్యులపై కోట్లల్లో అదనపు భారం

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, మార్చి 5 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం 'ప్రో-రేటా' విధానంలో ప్రజాప్రయోజనాల కోసం కేటాయించిన స్థలాన్ని లెక్కించిన తర్వాతే ఒక్కో ప్లాటు ఓపెన్ స్పేస్ చార్జీలను నిర్ధారించాలి. కానీ క్షేత్రస్థాయిలో అధికారులు వాటిని పరిగణనలోకి తీసుకోవడం లేదు. ఫలితంగా ఆయా కాలనీల్లో ఎంతో కొంత ఓపెన్ స్పేస్ వినియోగంలో ఉన్నప్పటికీ ఆ మేరకు అందులోని ప్లాట్ల యజమానులకు ఎల్‌ఆర్‌ఎస్‌లో ఆర్థికంగా ఊరట కలగడం లేదు. ఇదేమంటే.. ఆ ప్రదేశాలను తాము అధికారికంగా › 2వ పేజీలో

## కాంగ్రెస్‌లో రెడ్లదే రాజ్యం

› 8



- వారిపై ఏ క్రమశిక్షణ చర్యలూ ఉండవు
- బీసీ కులగణనను సైతం రెడ్లే జరిపారు
- ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రాధాన్యం తగ్గింది
- కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ మధుయాష్కీ సంచలన ఆరోపణలు